మార్చి - 2022
DECCAN LAND, HYDERABAD
115

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక





- హైదరాబాద్ మహానగరంలో సాఫీ సడక్‌లు
- అంటార్కిటికా అంతరించిపోతే!!??
- తెలంగాణ - పెద్ద రాతి యుగం ఆనవాళ్ళు
- కళారూపం బాతిక్ పెయింటింగ్



# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 10 సంచిక: 7 పేజీలు: 60

మార్చి - 2022



సంపాదకులు

**మణికొండ వేదకుమార్**

9848044713

editordeccan@gmail.com

సహాయ సంపాదకులు

**కట్టా ప్రభాకర్**

సర్క్యులేషన్

**హెచ్. మోహన్‌లాల్**

వాణిజ్య ప్రకటనలు

**సయ్యద్ ఖైజర్ భాష**

9030626288

ఫొటోగ్రాఫర్

**టి.స్వామి**

8374995555



ముఖచిత్రం

**సుందర్‌బన్స్ ఉద్యానవనం**

layout & composing @

CHARITHA IMPRESSIONS

printed @ DECCAN PRESS

అజామాబాద్, హైదరాబాద్-500 020.



కార్యాలయ చిరునామా

DECCAN LAND

"CHANDRAM" 3-6-712/2, Sl.No. 12,

Himayatnagar, Hyderabad - 500 029

TELANGANA

Mobile: 9030626288

Fax: 040-27635644

E-mail: desk.deccan@gmail.com

website : www.deccanland.com



**కృతజ్ఞతలు**

దక్కన్ ల్యాండ్ మాసపత్రికకు సలహాలు, సూచనలు అందించిన వివిధ రంగాల నిపుణులకు మా కృతజ్ఞతలు.





# లోపలి పేజీల్లో...



హైదరాబాద్ మహానగరంలో ఇక సాఫీ నడకలు



చారిత్రాత్మక కళారూపం బాతిక్ పెయింటింగ్


పంచిశ్ర శేఖర్‌బాబు ______ డా॥ గున్నమరాజు గిరిజా మనోహర బాబు ___ 6

మల్లన్నసాగర్ రిజర్వాయర్..... (ఎడిటోరియల్) ______ ఎం. వేదకుమార్ ______ 7

భారత గుజరాత్ సంస్థ గ్రంథాలయ భాండాగారం ______ పరవస్తు లోకేశ్వర్ ______ 9

కనుమరుగవుతున్న కీచకీచలు..! ______ ఎసికె. శ్రీహరి ______ 11

ఉమామహేశ్వరం శిథిలదేవాలయం ______ ఈమని శివనాగిరెడ్డి ______ 13

పర్యావరణం - శాస్త్రం - నైతిక - తాత్విక దృక్పథాలు ______ డా॥ ఆర్. సీతారామారావు ______ 15

అడవుల పట్ల అవగాహన ______ దక్కన్ న్యూస్ ______ 18

తెలంగాణ - పెద్ద రాతి యుగం ఆనవాళ్ళు ______ పగడం నాగరాజు ______ 20

ఇక సాఫీ నడకలు ______ కట్టా ప్రభాకర్ ______ 23

సుందర్‌బన్స్ జాతీయ ఉద్యానవనం ______ సువేగా ______ 29

బాతిక్ పెయింటింగ్ ______ సువేగా ______ 33

వన్నె తెచ్చిన దక్కన్ సంస్కృతి ______ దక్కన్ న్యూస్ ______ 36

సూఫీ సంగీతపు రారాణి రేష్మాకు నివాళి ______ సామిడి జగన్‌రెడ్డి ______ 38

వన్యప్రాణుల రక్షణ అందరి బాధ్యత! ______ దక్కన్ న్యూస్ ______ 40

ఒక్కో చుక్కా ఒడిసి పడితేనే... భవితకు భరోసా ______ దక్కన్ న్యూస్ ______ 42

రచనల నిషేధాలూ - భావ ప్రకటన స్వేచ్ఛ ______ మంగారి రాజేందర్ (జింబో) ______ 44

'శ్రీ ఉత్పత్తి పిడుగు' శాసనమేమిటి? ______ శ్రీరామోజు హరగోపాల్ ______ 46

యక్షగానం - భాషా సారస్వతాలు ______ డి. రాజా ______ 50

అంటార్కిటికా అంతరించిపోతే!!?? ______ డా॥ లచ్చయ్య గాండ్ల ______ 52

సేంద్రియ కర్బనమే పంటకు ప్రాణం! ______ డా॥ వి. రామమూర్తి ______ 57


పుస్తక సమీక్ష ______ బాలచెలిమి ______ 58


'దక్కన్ ల్యాండ్'లో అచ్చవుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను పర్యావరణ, వారసత్వ సంపద, జీవవైవిధ్య అభిప్రాయ వేదికగా, రాజకీయార్థిక, సామాజిక విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం, అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే 'దక్కన్ ల్యాండ్' లక్ష్యం.

# పర్యావరణం - శాస్త్రం - నైతికత - తాత్విక దృక్పథాలు

### పర్యావరణ సంక్షోభం - నైతికత

**21వ** శతాబ్ది ప్రారంభం నుండి మానవాళి మునుపెన్నడూ లేని విధంగా పర్యావరణ విషయంగా అనేక సమస్యలను, సవాళ్ళను ఎదుర్కొంటూ వస్తున్నది. మానవ చరిత్రలోనే ఇవి Unprecedented గా ఉన్నాయి. ఈ సవాళ్ళన్నీ మానవ కార్యకలాపాల ద్వారా ఉత్పతన్నమైనవే. భూమిపై జీవుల, జీవరాశులు పెద్దయెత్తున అంతరింపులకు గురవుతూ వస్తున్నవి. 65 మిలియన్ల సంవత్సరాల క్రిందట డైనాసార్ యుగం అంతరించిన తరువాత ఇంత పెద్దమొత్తంలో జీవజాతులు అంతరించిపోవటం మొదలైంది. కొన్ని అంచనాల ప్రకారం రోజుకి వందకు పైగా ప్రాణులు (Species) అంతరిస్తున్నాయి. ఇది రానున్న రెండు దశాబ్దాలలో రెండు, మూడింతలు అవుతాయనేది అంచనా. భూమిపై జీవాన్ని నిలబెడుతున్న సహజ వనరులు - గాలి, నీరు, నేల విపరీతంగా కాలుష్యానికి గురవుతూ ఉన్నాయి. కాలుష్యం, క్షీణతలు ప్రమాదకరమైన ఘంటికలను మోగిస్తున్నాయి. మానవ జనాభా 6 బిలియన్లు ఉండగా 2010 నాటికి అవి మరో బిలియన్ పెరగగలదని అంచనా వేశారు. ప్రస్తుతం 2013లో ఉన్న జనాభా ఏడు బిలియన్ల పై చిలుకు. జనాభా ఈ రకంగా పెరుగుతూ పోవడం వల్ల సహజ వనరులు తరిగిపోవడం, క్షీణించడం రెండు మూడింతలు పెరుగుతుందని అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. విషపదార్థాలు విపరీతంగా పెరిగి భవిష్యత్తు తరాలను మహమ్మారులకు గురిచేసే అవకాశాలను శాస్త్రవేత్తలు గుర్తించారు. ప్రపంచం అటవీ ప్రాంతాలు, అడవులు, వ్యవసాయ భూములు, పర్వతాలు, పచ్చిక బయళ్ళు వృద్ధి చేయబడుతున్నాయి. ఓజోను పొర క్షీణించడంతో గ్రీన్‌హౌజ్ వాయువుల ప్రభావం పెరిగింది. మానవ కార్యకలాపాలు వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయి. అసలు భూ వాతావరణానికే ముప్పు ఏర్పడింది.



మన సంస్కృతిలో ఉన్న ధోరణి ఏమంటే ఈ సమస్యలన్నీ కేవలం సైంటిఫిక్, సాంకేతికం లేదా రాజకీయ సమస్యలుగానే చూడటం. అయితే ఇవి శాస్త్ర, సాంకేతిక, రాజకీయ సమస్యలు మాత్రమే కావు. పర్యావరణ, ఇకోలాజికల్ వివాదాలు కొన్ని ప్రాథమిక మౌలిక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. మనం మానవులుగా వేటికి విలువను ఇస్తున్నాం. అసలు ఏ తరహా మనుషులం మనం. ఎటువంటి జీవితం జీవించాలి, ప్రకృతిలో మనిషి స్థానం ఏమిటి? అసలు ఏ తరహా ప్రపంచంలో మనుషులు వృద్ధి చెందాలి అనే వాదోపవాదాలు కూడా ఉన్నాయి. పర్యావరణ సమస్యలు ఎథిక్స్‌కు సంబంధించి, ఫిలాసఫీకి సంబంధించిన మౌలిక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.

ఎన్విరాన్‌మెంట్, ఎకాలజీకి సంబంధించి ఆసక్తికరమైన పరిశోధనలు, తాత్విక సిద్ధాంతాలు రూపొందాయి. చాలామంది తాత్వికులు పర్యావరణ సవాళ్లను ఎదుర్కోవడానికి సంప్రదాయ సిద్ధాంతాలు, సూత్రాలు చాలవని గుర్తించారు. దీనికి ప్రతిస్పందనగా తాత్వికులు సంప్రదాయ భావనలను సూత్రాలను విస్తరించడం మొదలు పెట్టారు. దీనివల్ల అవి పర్యావరణ పరంగా ప్రాసంగికంగా ఉంటాయని భావించారు. చాలా మంది తాత్వికులు నైతిక విస్తరణవాదం తగినది కాదని భావించారు. తాత్విక ప్రతిస్పందనగా పర్యావరణ సమస్యలను, వివాదాలను పరిష్కరించలేదని భావించారు. చాలామంది తాత్వికులు ethical theories సూత్రాలు ప్రపంచ దృక్పథంలో భాగంగా చూశారు. పర్యావరణ, ఎకలాజికల్ విధ్వంసానికి అవే కారణం అని తలచారు. వారి దృష్టిలో కావలసింది ఏమంటే radical philosophical approach, అవి meta physics, epistemological, political ethical మొదలైన వాటిని పునరాలోచించాలని యోచించారు. ఈ సందర్భంలో environmental philosophyగా గుర్తించారు. మనం రెండు విషయాలను గురించి పట్టించుకోవాలి. ఒకటి Bio centrism ఇది అన్ని ప్రాణులకు నైతికత ఉంటుంది. రెండోది ecocentrism సంప్రదాయ పర్యావరణ నైతిక ఆలోచన ధార నుండి కొంత ముందుకు జరిగి సమ్యగ్ దృక్పథాన్ని గూర్చి ఆలోచిస్తుంది.

1962లో రాచెల్ కార్సన్ 'సైలెంట్ స్ప్రింగ్' గ్రంథం అంతర్జాతీయంగా దృష్టిని ఆకర్షించింది. డిడిటి ఇతర రసాయన క్రిమిసంహారకాల తీవ్రప్రభావం తెలియవచ్చింది. విచక్షణలేని వీటి వాడకం ముఖ్యంగా మరణంలోకి,' విషతుల్యతలోకి తీసుకువెళ్లి 'వసంతం గొంతును' నిశ్శబ్దంలోకి నెడుతుందని భావించింది. ఈ పుస్తకం రసాయన కాలుష్యం గురించి పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల దృక్పథాలపై ప్రభావం చూపింది.

వ్యవసాయం మొదలైనప్పటి నుండి కీటకాలను నియంత్రించేందుకు రసాయన పదార్థాలు వాడినప్పటికీ రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన అనంతరం రసాయన కీటకనాశినులను కనుగొనడం, ఉత్పత్తిచేయడం వాడకం అనేవి విపరీతంగా పెరిగాయి. పెస్టిసైడ్ అంటేనే అవాంఛిత జీవరూపాన్ని సంహరించే పదార్థం అని అర్థం. Insecticideలు కీటకాలను, హెర్బిసైడ్‌లు మొక్కలను, ఫంగిసైడ్‌లు ఫంగిని లక్ష్యంగా చేసుకొని సంహరిస్తాయి. జనాభా పెరుగుదలను బట్టి వ్యవసాయం మీద డిమాండ్ పెరిగింది. ఇదే సమయంలో రైతులు తగ్గిపోయారు. అవి వ్యవసాయ ఉత్పాదకతను